సర్వే పనులను అడ్డుకుంటున్న చింతలపల్లి రైతులు

సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

బాసర ట్రిపుల్ ఐటీ కోసం స్థల సేకరణ

ఎల్కతుర్తి, మార్చి 16 : ఎల్కతుర్తిలో బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ ఏర్పాటు కోసం అధికారులు చేస్తున్న సర్వే పనులను ఆదివారం చింతలపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ కోసం కొద్ది రోజులుగా అధికారులు ఎల్కతుర్తి శివారులోని మడిపల్లి రోడ్డులో ఉన్న సర్వే నంబర్ 381లోని 83 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్నారు. అయితే ట్రిపుల్ ఐటీకి 100 ఎకరాలు అవసరమని బాసర ఐఐఐటీ అధికారులు విన్నవించడంతో స్థానిక అధికారులు చుట్టుపక్కల గల ప్రభుత్వ భూమిని అన్వేషిస్తున్నారు. పక్కనే ఉన్న 385లో 16 ఎకరాలు, 392లో 40 ఎకరాలు, 389లో 30 ఎకరాలకు 50 ఏండ్ల క్రితమే అసైన్డ్‌మెంట్ పట్టాలు స్థానిక రైతులకు ఇవ్వగా, వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. సుమారుగా 100 ఎస్సీ కుటుంబీకులు ఇదే భూమిపై ఆధారపడి ఉన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ కోసం ఈ భూములపై సర్వే చేసేందుకు ఆదివారం రెవెన్యూ అధికారులు వెళ్లగా, స్థానిక రైతులతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇదే భూమిపై ఆధారపడి జీవిస్తున్నామని, భూమిని ఇవ్వబోమని కరాఖండిగా చెప్పి అధికారుల సర్వేను అడ్డుకున్నారు. సోమవారం తహసీల్దార్‌తో మాట్లాడాలని అధికారులు రైతులకు చెప్పగా, వారు శాంతించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇట్టి భూమిని ఇవ్వమని, స్థానిక మంత్రి ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

విశ్వబ్రాహ్మణ జాతి ఔన్నత్యాన్ని నిలబెడతా..

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ను సన్మానించి విశ్వబ్రాహ్మణులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 16 : విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జాతి ఐక్యత కోసం కృషి చేస్తానని, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని, సంక్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని ఆయన గృహంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం నాయకులు దాసోజును సత్కరించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్మోహన్, గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, కోశాధికారి రాగిఫణి రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు పులిగిళ్ల శ్రీనివాసాచారి, రంగారెడ్డి జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ద కొలిమి బ్రహ్మాచారి, రాష్ట్ర శిల్పి సంఘం అధ్యక్షుడు శశిధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మారోజు సుదర్శనాచారి పాల్గొన్నారు.

పెట్రోల్‌పంపు వద్ద టైర్లు కాల్చి నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం..

ధర్మసాగర్, మార్చి 16 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు, గ్రూప్స్ పరీక్షల ఫలితాలను వెల్లడించడాన్ని నిరసిస్తూ ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటారని గ్రహించి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్పీ నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతిసాగర్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రాత్రి వీరిని వదిలేశారు. కాగా, ముందస్తు అరెస్టులకు నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు వద్ద టైర్లు కాల్చి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సోంపల్లి అన్వేష్, మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, నాయకులు కొట్టె కల్యాణ్, నక్క రమేశ్, పుట్ట ప్రశాంత్ ఉన్నారు.

హాస్టల్.. హడల్..

- శిథిలావస్థలో ఎస్సీ బాలుర వసతి గృహం
- తలుపుల్లేని బాత్‌రూంలు.. విరిగిన కిటికీలు
- పెచ్చులూడుతున్న గోడలు.. భయకంపితులవుతున్న విద్యార్థులు
- మరమ్మతులపై దృష్టిసారించని సంబంధిత అధికారులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 16 : ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనంలో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. హనుమకొండ కాకాజీ కాలనీలో ఒకే కాంపౌండ్‌లో రెండు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. ఎస్సీ బాలుర ఆనంద నిలయం ఏ బ్లాక్, ఎస్సీ బాలుర హాస్టల్ బీ బ్లాక్ ఉన్నాయి. ఇందులో అనాథల కోసం ఆనంద నిలయం ఉన్నది. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు హనుమకొండలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. హాస్టల్ పరిస్థితి బాగాలేక విద్యార్థుల సంఖ్య తగ్గింది. గతంలో 100 మందికిపైగా ఉంటే ఇప్పు డు 60 మందే ఉన్నారు. ఆనంద నిలయంలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. రెండు హాస్టళ్ల విద్యార్థులకు నాలుగు బాత్‌రూంలు ఉన్నాయి. అందులో రెండింటికి తలుపులు లేవు.. 60 మంది విద్యార్థులకు నాలుగు బాత్‌రూంలే ఉన్నాయి. రెండు ఓపెన్ బాత్‌రూంలు కావడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇక ఉదయం, సాయంత్రం ఆరుబయటే స్నానా లు చేస్తుంటారు. భవనం శిథిలావస్థకు చేరడంతో తరుచూ స్లాబ్ పైపెచ్చులు ఊడిపడుతున్నాయి. భారీ వర్షం వస్తే కుప్పకూలే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు అంటున్నారు.

సమస్యలతో కొట్టుమిట్టాడుతూ..

హాస్టళ్లు వసతుల లేమి, అపరిశుభ్రత, ఇతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు, పాములు, తేళ్లు, విషపురుగులు, అపరిశుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ కాంపౌండ్ కూలిపోవడంతో హాస్టల్‌లోకి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. నిజానికి వేసవి సెలవుల్లో నెలన్నరపాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నాయి. తిరిగి తెరిచే నాటికి వాటిని చక్కదిద్దాల్సిన సంక్షేమ శాఖల అధికారులు పట్టించుకోకపోవడం సమస్యగా మారింది. హాస్టల్‌ను ఇతర ప్రాంతాలకు మార్చకుండా శిథిలావస్థకు చేరిన భవనంలోనే నడిపిస్తుండడంపై తల్లిదండ్రులు సైతం మండిపడుతున్నారు. ఈ రెండు వసతి గృహాల పక్కనే మురుగునీరు ఏరులై పారుతున్నది. ఎస్సీ బాలుర వసతి గృహంలోని కిటికీలు, బాత్‌రూంలకు తలుపులు ఊడిపోయి, విరిగిపోయి ఉన్నాయి. దీంతో ఈగలు, దోమలతో రోగాల బారిన పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే హాస్టళ్లను ఇతర ప్రాంతాలకు మార్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఊడుతున్న పెచ్చులు

నలుగురు విద్యార్థులకు నలుగురు ఉద్యోగులు

ఆనంద నిలయం (తల్లిదండ్రులు లేనివారి కోసం)లో కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వారి కోసం నలుగురు హాస్టల్ వార్డెన్ అర్చనతోపాటు కుక్, కామాటి, వాచ్‌మెన్ పనిచేస్తున్నారు. హాస్టల్ వార్డెన్‌తోపాటు ఇతర సిబ్బంది ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో? తెలియని పరిస్థితి నెలకొంది.

శిథిలావస్థ భవనం గురించి విన్నవించా..

కాకాజీ కాలనీలోని హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. బాత్‌రూంలకు తలుపులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్‌కు చాలా మరమ్మతులు చేయించాల్సి ఉంది అయినప్పటికీ అలాగే నడిపిస్తున్నాం.

– సదానందం, ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్

శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర హాస్టల్ భవనం

డోర్లు లేని హాస్టల్ బాత్ రూంలు

సరిగా లేని కిటికీలు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

వరంగల్, మార్చి 16 : మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. వాజ్‌పాయ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం డీ కన్వెన్షన్ హాల్‌లో మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన 'అటల్ జీ యాదిలో' ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌లో వాజ్‌పేయి పేరుపై స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. దాని కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టంకట్టిన జాతి గర్వించదగిన గొప్ప నేత అటల్ అని కొనియాడారు. ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో సైనిక, రక్షణ రంగాలను బలోపేతం చేశారని గుర్తుచేశారు. రహదారుల అనుసంధానంతోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మి జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేశారన్నారు. తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన నాయకుడు వాజ్‌పేయి అని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల మాతృవియోగం పొందిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొలను సంతోష్‌రెడ్డి, గంటా రవికుమార్, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నిశీధర్‌రెడ్డి, బలరాం, వెంకటేశ్వరు, సోదా రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, రావుల కోమల, చాడ స్వాతి పాల్గొన్నారు.

అటల్ జీ యాది సభలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు

రేపు ఉప్పల్ వారసంతకు వేలం

కమలాపూర్, మార్చి 17 : మండలంలోని ఉప్పల్ గ్రామ వారసంతకు వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బైరి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. వారసంత, వాటర్ ప్లాంట్‌కు ఈ నెల 18న గ్రామ పంచాయతీలో వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు రూ.10వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీలేదు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, మార్చి 16 : గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలో ఆదివారం ఎమ్మెల్యే రూ.7.74కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తగట్టుసింగారంలో బీటీ, సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. మాందారిపేట, శాయంపేట మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో సీసీ రోడ్డు, శాయంపేట నాగసముద్రం నుంచి పత్తిపాక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. పత్తిపాక, నేరేడుపల్లి, కాట్రపల్లి, గంగిరేణిగూడెం, వసంతాపూర్, కొప్పుల, జోగంపల్లి, పెద్దకోడెపాక, మైలారం గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వసంతాపూర్ నుంచి గోరికొత్తపల్లి వరకు బీటీ రోడ్డు రెన్యువల్, పెద్దకోడెపాక డంపింగ్ యార్డు నుంచి మూడువాగుల కట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే రూ.5.96లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 20 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీసం వేతన బోర్డు సభ్యుడు బాసాని చంద్రప్రకాశ్, ఎంపీడీవో ఫణిచంద్ర, ఏవో గంగాజమున, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఎర్రగట్టు జాతరలో అగ్ని ప్రమాదం

సకాలంలో స్పందించి ఆర్పేసిన కేయూ పోలీసులు

నయీంనగర్, మార్చి 16 : ఎర్రగట్టుగుట్ట జాతరలో అగ్నిప్రమాదం జరిగింది. గండ దీపం నుంచి నిప్పురవ్వలు గుట్టపై ఉన్న ఎండిన గడ్డిపై పడడంతో పది నిమిషాల్లోనే అర ఎకరం వరకు మంటలు విస్తరించాయి. వెంటనే సమాచారం అందుకున్న కేయూ సీఐ రవికుమార్ అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో కేయూ పోలీసులు స్పందించకుంటే గుట్ట మొత్తం కాలేదని, దీంతో పెద్దమొత్తంలో ప్రమాదం జరిగేదని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి నష్టం జరగలేదని సీఐ రవికుమార్ తెలిపారు.

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చిరు వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

పరకాల, మార్చి 16 : చిరు వ్యాపారులపైకి కారు దూసుకెళ్లిన ఘటన పరకాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో కొద్ది మంది వ్యక్తులు పరీక్షలు చేయించుకుని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో జూనియర్ కళాశాల నుంచి బయటకు వెళ్తున్న క్రమంలో కారు అదుపుతప్పి చిరు వ్యాపారులపైకి దూసుకెళ్లింది. కాగా, ఈ ఘటనలో చిరు వ్యాపారులకు ఎలాంటి గాయాలు కాలేదు.

రెండు రోజులు భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేత

మెయిన్‌లైన్ విస్తరణ పనులు చేపట్టిన అధికారులు

శాయంపేట, మార్చి 16 : మండలంలోని పలు గ్రామాలకు మిషన్‌భగీరథ తాగునీటి సరఫరాను అధికారులు ఆదివారం నిలిపివేశారు. జోగంపల్లిలోని భగీరథ పంప్‌హౌస్‌లో మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాలకు తాగునీటి సరఫరా రెండు రోజులు నిలిపివేస్తున్నట్లు భగీరథ డీఈ శ్రీనివాస్ వెల్లడించారు. మైలారం గుట్టపై ఉన్న జీఎల్‌బీఆర్ పైపులైన్‌ను విస్తరిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం వరకు పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తామన్నారు. జోగంపల్లి, పెద్దకోడెపాక, గోవిందాపూర్, కొప్పుల గ్రామాలకు మాత్రం నీటి సరఫరా జరుగుతుందన్నారు. మరమ్మతుల దృష్ట్యా ప్రజాప్రతినిధులు, ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు.

పైపులైన్ విస్తరణ పనులు చేస్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903

NTW-000

PLOT FOR SALE

★జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.

NT-330714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గ్రూప్స్ నియామకాల్లో మాదిగలకు తీవ్ర నష్టం

- వెంటనే వర్గీకరణ అమలు చేయాలి
- కేయూ బయో టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్

హనుమకొండ, మార్చి 16: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ -1, 2, 3 ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని కేయూ బయో టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. మాదిగ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద చిన్న రాజు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షా కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రూప్ 1,2,3 ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు రావాలంటే మరో పదేండ్లు పడుతుందని, అప్పటి వరకు మాదిగలు నష్టపోవాల్సి వస్తుందని, రేవంత్‌రెడ్డి మాదిగలకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. గ్రూప్ -1 నియామకాల్లో వర్గీకరణ అమలు జరిగితే మాదిగలకు 50 నుంచి 60 ఉద్యోగాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు బొడ్డు దయాకర్, ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయీస్ కాన్ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య, మాదిగ ఎంప్లాయీస్ ఆర్టీసీ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మురళి, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యుడు రడపాక పరంజ్యోతి పాల్గొన్నారు.

హనుమకొండ : దీక్షలో పాల్గొన్న మాదిగ ఉద్యోగ సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతలు

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు..

పరకాల : స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటని రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు. పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు కొనసాగుతున్నాయి. అక్రమ అరెస్టులకు నిరసనగా ఎస్సీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డప్పులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీలకు ఇచ్చిన మాటను నిలుపుకోలేక అరెస్టులు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించి, ఎస్సీలను ఏబీసీఈగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మడికొండ ప్రమోద్, బొచ్చు విజయ్, మేకల శివకుమార్, మడికొండ రాజు, విష్ణు, రమేశ్, రవి పాల్గొన్నారు.

పరకాల : నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏడో రోజుకు చేరిన రిలే దీక్షలు..

వరంగల్/దామెర : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బల్లియా కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఆదివారం రిలే దీక్షలను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు పోరాటాలు ఆగవన్నారు. మాదిగలకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను మాణిక్యం, మంద రమేశ్, మేకల చంద్రమౌళి, కవ్వంపల్లి రవి, మాదాసి ఏలియా, రామకృష్ణ పాల్గొన్నారు. దామెరలో ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్ష ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలను సీఎం రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలు చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్తింపజేస్తామని సీఎం నమ్మించి ఇప్పుడు మాట మార్చడం సిగ్గుచేటన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు రవికుమార్, వేల్పుల శ్రీనివాస్, రాజ్‌కుమార్, భరత్, హరీశ్, శ్రీను పాల్గొన్నారు.

వరంగల్ : మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపల్లి రాజు

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

దామెర, మార్చి 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా)లో హెచ్ఎం సబితాదేవి అధ్యక్షతన యాన్యువల్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో అంజన్‌కుమార్, సహనలత, మాధవి, కవిత, సుదర్శన్, వీరయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

బహుమతులను అందుకుంటున్న విద్యార్థులు

జాతీయ రహదారి పనుల పరిశీలన

భీమదేవరపల్లి, మార్చి 16 : ఎల్కతుర్తి – సిద్దిపేట జాతీయ రహదారి పనులను ఆదివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి పనుల్లో భాగంగా ముల్కనూరులో అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో ఈ మండలానికి నవోదయ స్కూల్ ప్రాసెస్ కొనసాగుతుందని చెప్పారు. దీంతోపాటు పీవీ నరసింహారావు మెమోరియల్ పనులపై కలెక్టర్ రివ్యూ చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, అశోక్ ముఖర్జీ, ఊసకోయిల ప్రకాశ్, కేతిరి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పద్మాక్షి ఆలయ వేదపండితుడికి ఉగాది పురస్కారం

హనుమకొండ, మార్చి 16 : హనుమకొండ పద్మాక్షికాలనీలోని శ్రీహనుమద్గిరి పద్మాక్షి ఆలయ వేద పండితులు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని ఉగాధి పురస్కారం అందుకున్నారు. సర్ సీవీ రామన్ అకాడమీ (సాంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన 110 మందికి 38వ ఉగాది పురస్కారాలు అందించారు. అందులో భాగంగా షణ్ముఖ పద్మనాభ అవధానికి సువర్ణ ఘంటా కంకణం 'వేదరత్న' బిరుదును ఆదివారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో అందించి సత్కరించారు.

నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధానిని సత్కరిస్తున్న నిర్వాహకులు

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకుడి మృతి

ఆత్మకూరు, మార్చి 16 : రోడ్డు ప్రమాదంలో కేశవాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొంతల సాయికుమార్(28) శనివారం రాత్రి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన బొంతల సాయికుమార్ బైక్‌పై కిరాణా షాపుకు వెళ్లి తిరిగి వస్తుండగా పెంచికలపేట శివారులో రహదారికి అనుకొని ప్రమాదకంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. తలకు గాయాలు కావడంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు క్రాంతికుమార్ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చ